BOOK POST- PRINTED MATTER
Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 21 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జూలై 16-31 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




(గత సంచిక తరువాయి.....)

ఈ విషయం ఆధ్యాత్మిక నాయకులెందరో మనకు ప్రతిదినం అనేక విధాలా విన్పిస్తూనే ఉన్నారు. దేవుని స్వరూపాలైన మనుష్యులు లయమగుట దేవునికిష్టమా? కాదనే చెబుతుంది బైబిలు. మనుష్యులు తమ దుష్ట తలంపులు విడిచి నీతి న్యాయములననుసరించి జీవించాలంటుంది. ఆలాగున మనం జీవిస్తే లయకర్తయైన దేవుడు మనల్ని అనుక్షణం కాపాడతాడని బైబిల్లో అనేక వచనాలు సాక్ష్యమిస్తుంటాయి. దేవుని శక్తిని, జ్ఞానమును, సంకల్పమును, ఆసక్తిని, మనస్సును ఆయన కుమారునిగా క్రైస్తవులచే కొలువబడుచున్న యేసుక్రీస్తు బయల్పరచినట్లు మరెవరూ బయల్పరచలేదని క్రైస్తవపండితుల నమ్మకం. మనుష్యులు లయం కాకుండుటకై బైబిల్లోనున్న మరి కొన్ని వచనాలు చూద్దామా మరి......

**★ నీ తండ్రి అన్న పానములు కలిగి నీతి న్యాయముల ననుసరించుచు క్షేమముగా ఉండలేదా? అతడు దీనులకును దరిద్రులకును న్యాయము తీర్చుచు సుఖముగా బ్రతికెను. ఆలాగున చేయుటే నన్ను తెలిసికొనుట కాదా....**

దేవుని తెలుసుకొనుటను గూర్చిన వివరణే పై వాక్యంలో వ్రాయబడింది. ఆలాగున చేయువారందరికి దేవుడెవరో తెలిసిపోతుందని లేఖనాన్ని బట్టి గ్రహించగలం. 'దేవుని గూర్చి తెలుసుకున్నవారు దెయ్యపు క్రియలు చేయగలరా? చేయలేరు'. కాబట్టి దేవున్నెరగాలంటే పై వాక్యం కొంత మాత్రమే వివరిస్తుంది. ఇది బైబిలు థియరీ. మరికొంత ఎక్కడుందో చూద్దాం......

**★ మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది. న్యాయముగా నడుచుకొనుటయు, కనికరము చూపగోరుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు.**

ప్రియులారా! పై లేఖనం చూస్తే దేవుడు మన నుండి కోరేది ఎంతసులువో అనిపిస్తుంది కదా! వాటిని ఆచరించుటవల్ల దేవునికేమి ప్రయోజనం? ప్రయోజనమంతా మనకే కదా! మనమంతా ఒకరియందొకరు పై లేఖనాల్లోవలే ఆధరణ కలిగి జీవిస్తే మనమెంతో సంతోషంగా జీవించగలం. తద్వారా మన తండ్రియైన దేవుడు ఆనందించగలరు. తన పిల్లలు సుఖశాంతులతో ఆనందంగా ఉంటేనే కదా ఏ తండ్రైనా సంతసించేది. కాబట్టి మనుష్యులందరు అలాగున జీవించాలంటే దేవుని వాక్యాన్ని మనం ప్రార్థిస్తూ ప్రకటించుట తప్పనిసరి. అలా దేవుని ఉద్దేశాలను మన బ్రతుకుల్లో నెరవేర్చుకొనుటకు ప్రయత్నిస్తూ సఫలులమవుదాం. నేడు కొన్ని దేశాలు అనేక దుశ్చర్యలకు లోనగుతున్నాయి. తద్వారా ఆయా దేశప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నట్లును మనకు తెలుసు. అట్టి బయాక్రాంతమగుస్థితికి మన దేశం రానందుకు దేవుని స్తుతిద్దాం. దేవుడు మన దేశం యెడల చూపుతున్న కృపనుబట్టి మరెక్కువ సువార్త ప్రకటిస్తూ ప్రార్దిద్దాం. దేశాలు కష్టాలు పొలగుటకు కారణంగా బైబిల్లో వ్రాయబడిన లేఖనాల్ని ఎలుగెత్తి చాటుదాం... 2లో

ఇప్పుడు వెబ్‌సైట్‌లో...
మన క్రైస్తవనాడు
www.christavanaadu.com

*__లోకోక్తి:__ మంచివాడు పువ్వులమీద వాలి తేనెని గ్రోలే తెనెటీగల్లాంటివారు. ఇతరులనుంచి మంచినే గ్రహిస్తారు. దాన్ని ఇతరులకు చేరవేస్తారు.*

## తెలంగాణ వాదం గెల్చింది : టీఆర్ఎస్



డిపాజిట్లు గల్లంతు చేస్తూ టిఆర్ఎస్ పార్టీ 12 స్థానాల్లోనూ విజయం సాధించింది. ఇది తెలంగాణా వాదం గెలుపని కెసిఆర్ హర్షం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ తెదేపా వాళ్ల మాత్రం ఇది కేవలం సానుభూతి మాత్రమే నంటూ సరిపుచ్చుతున్నారు.ముఖ్యమంత్రి రోశయ్య మాత్రం ప్రజల తీర్పును గౌరవిస్తున్నానన్నారు.


## రికార్డు

❑ ఒకే రోజు సుప్రీయంకోర్టులో 60కేసుల పరిష్కారం నిన్నటి రికార్డు. ఆ రికార్డును హైకోర్టులో ఒకేరోజు 93 కేసులు పరిష్కరించి తిరగరాశారు జస్టిస్ టి. గోపాలకృష్ణ.

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

ముందస్తు ప్రకటన 5లో....

## బయ్యారం యవ్వారంలో బ్రదర్ అనిల్ కుమార్?



క్రైస్తవనాయకులొక్కక్కరిపై వస్తున్న అభియోగాలతో క్రైస్తవులు గలిబిలికి లోనౌతున్నారు. అవి నిజమా? అబద్దమా? అన్నది తర్వాతి సంగతి! ఈ లోపునే జరగాల్సిన నష్టం క్రైస్తవ్యానికి జరిగిపోతుందన్నది నిజం! మొన్న డా.కె.ఎ.పాల్ వల్ల క్రైస్తవులెట్టి పరిస్థితులు ఎదుర్కొన్నారో తెల్సిందే. తర్వాత ఆయన సోదరుడు డా.కె.డేవిడ్ రాజు వంతు. ఆయనెలా బ్రతికారో, తిరిగారో ఆ వైభోగమేంటో కూడా మనం చూచాం. కానీ తుదకు ఆయనను దేవుడెట్టి మరణానికి అప్పగించారో కూడా చూచాం. ఓ ప్రక్క క్రైస్తవులపై మతమార్పిడులు చేస్తున్నారని, ఇంకా అనేక రకాలుగా ప్రలోభపెడుతున్నారన్న నిందలు ఉండనే ఉన్నాయి. ఇన్ని అలజడుల మధ్య ఉన్న క్రైస్తవులను తన కృపతో కాపాడుతూ నడిపిస్తున్నది యేసేనన్న నమ్మకంతోనే సాగుతున్నాం. ఇప్పుడు క్రొత్తగా బ్రదర్ అనిల్‌కుమార్ వంతు వచ్చింది. ఈయనకు బయ్యావరం గనుల్లో వాటాలున్నాయంటున్నాయి ప్రతిపక్షాలు. 4లో

## జగన్‌ను టార్గెట్ చేసిన హైకమాండ్?





ఓదార్పుయాత్ర పేరిట జగన్ జరుపుతున్న యాత్రకు హైకమాండ్ సంపూర్ణ ఆశీస్సులు లేవు. అయినా 22 మంది ఎంఎల్ఏ,ఎల్సీలు జగన్‌కు తమ మద్దతును తెలిపారు. ఎవరెంత మద్దతిచ్చినా హైకమాండ్ ఆశీస్సులు లేకుండా ఎవరూ నెగ్గుకు రాలేరు! ఆ మాత్రం ఈ మాత్రం ఎవ్వరైనా నెగ్గుకొచ్చినట్లు కన్పడినా అది అశాశ్వతమే. తుదకు కాంగ్రెస్‌తో జతకట్టాల్సిందే. ఇది చరిత్రని కాంగ్రెస్ వారే ఎందరో చెబుతుంటారు. హైకమాండ్‌ను ఢీకొనే కంటే హైకమాండ్ ఆశీస్సులు మరింత పొందేందుకే జగన్ కృషి చేయాలన్న భావన కేడర్‌లో బలంగా ఉంది. 2లో

## బాబు నోటంట తెలంగాణ అన్నపదం రాదు : చక్రపాణి



చంద్రబాబు తెలంగాణ అన్న పదం పలకడం ఇష్టంలేకే మహారాష్ట్ర వెళ్లారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు చక్రపాణి ఓ ప్రముఖ ఛానల్లో చెప్పారు. బాబ్లీ గొడవ బాబు తలకెత్తుకోడానికి కారణమదేనన్నారు. ఈ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణ అనక తప్పదు. ఇక్కడ తెలంగాణ అంటే అక్కడ సమైక్యవాదులతో గొడవ! అనకుండా ఇక్కడ ప్రచారం చేయసాహసించలేరు. అందుకే చంద్రబాబు ఆంధ్రా, తెలంగాణాలో కాకుండా 2లో

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




( మొదటిపేజీ తరువాయి....)

ప్రచురిద్దాం. అవి చదివి, లేక విని, గ్రహించి, ఆయా ప్రజలు మార్పుచెందునట్లు ప్రార్థిద్దాం.

దేశం క్షేమస్థితి పొందేందుకు గల ఓ కారణాన్ని చెబుతున్న దైవోక్తిని చదవండి..

★ **నరపుత్రుడా ఏ దేశమైతే విశ్వాసఘాతుకమై నా దృష్టికి పాపముచేసినదో దానికి నేను విరోధినై ప్రాణాధారమగు ఆహారము లేకుండజేసి కరువు పంపించి మనుష్యులను పశువులను నిర్మూలము చేయుదును.**

దేవుని మాటల ద్వారా ఆయన మనస్సు సంపూర్ణంగా బైబిల్లో బయల్పరచబడింది. ఆ మాటలయందు నమ్మిక ఉంచి ఆచరించు దేశాలు బహుఘనమైన ఆశీర్వాదాలతో తులతూగు తుందనుటలో సందేహం లేదు! వాక్యానికి వ్యతిరేకమైన ప్రవర్తన గల ప్రజలున్న దేశాలు అన్ని విధాలా అశాంతికి లోనగుట గమనించగలం. అందుకు నిదర్శనమే ఈ లేఖనం..

★ **యెహోవా దేశమును విసర్జించెననియు ఆయన మమ్మును కానడనియు ననుకొని, దేశమును హత్యతోను పట్టణమును తిరుగుబాటుతోను నింపియున్నారు. కాబట్టి కటాక్షముంచకయు కనికరము చూపకయు నేను వారి ప్రవర్తన ఫలమును వారనుభవింపజేసెదను.**

ప్రియమైన దేవుని వారలారా! పై లేఖనం చదివి గ్రహిస్తాంటే ఆశ్చర్యమన్పిస్తుంది కదా! దైవోద్దేశాలన్నియు ఎంతో చక్కగా వ్రాయబడియున్న బైబిలు ప్రాశిస్త్యాన్ని మనలో ఎందరు గుర్తిస్తున్నారు? వాటిని చదివి జ్ఞానవంతులై ఇతరులకు తెలియజేస్తున్నారు. ఎందరు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నారు? ఆలోచించండి! (వచ్చే సంచికలో...)

( మొదటిపేజీ తరువాయి....)

## జగన్‌ను టార్గెట్...

ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రోశయ్యకు హైకమాండ్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలు చెప్పకనే చెబుతున్నాయి. అందుకు నిదర్శనంగానే జగన్ వర్గీయులు ఒక్కొక్కరిపై వేటుపడుతుంది. జగన్ ఇవన్నీ ఖాతరు చేయ్యకుండా మొండిగా ముందుకెళ్తే మాత్రం... ఆయన వ్యాపార సామ్రాజ్యంపైనా హైకమాండ్ గురి పెట్టొచ్చన్న అభిప్రాయం చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే ఇటు ప్రతిపక్షం అటు స్వపక్షం మధ్య జగన్ ఇరుక్కున్నట్లే! చూడాలిమరి జగన్ ఏం చేయనున్నారో.

## బాబు నోటంట....

ఏకంగా మహారాష్ట్ర వెళ్లిపోయారని ఆయన చెప్పారు. ఈ కారణంవల్లే ఆయన ఉప ఎన్నికలప్పుడు బాబ్లీ గొడవ తలకెత్తుకున్నారని విమర్శించారు. చక్రపాణి వాదన సబబేనని తెలంగాణ వాదులు బలంగా నమ్ముతున్నారు.

## తెలంగాణ వాదం...

చంద్రబాబు ఈ తీర్పు మాకు ముందే తెలుసంటున్నారు. తాము ఓడతామన్నది ఎరిగిన వారు ఎందుకు పోటీచెయ్యాలి? ప్రజాధనం, సమయం ఎందుకు వ్యర్థం చెయ్యాలి? 9 ఏళ్లు పాలించిన ఆయనకీ సంగతి తెలియదా? అంటూ మండిపడు తున్నారెందరో. తెదేపా, కాంగ్రెస్ వాళ్లు మొదటి పోటీ చేయమని ప్రమాణాలు చేసి తప్పారని అందుకు తగిన మూల్యం చెల్లించారని తెలంగాణా ప్రాంతీయు లెందరో తమ సంతోషాన్ని సంబరాల రూపేణా వ్యక్తపరుస్తున్నారు. పోటీ చేయుట మంచిది కాదన్న వారు తెదేపా, కాంగ్రెస్‌లలోనూ ఉన్నారన్నది జగమెరిగిందే. ఈ గెలుపు శ్రీ కృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలెంత ఆత్రంగా ఉన్నారో తెలియజేస్తుందన్నది టిఆర్ఎస్ వాదన.

**ఇప్పుడు వెబ్‌సైట్‌లో... మన క్రైస్తవనాడు**
**www.christavanaadu.com**

# సర్వోన్నతమైన గౌరవం!
# సహోదరుడు (Brother) / సహోదరి (Sister)



(గత సంచిక తరువాయి.....)

ఇది లోకసంగతి. మనదైతే పరలోక సంగతి కదా! పరలోక సంగతులు ఈ లోకానికెప్పుడూ భిన్నమే కదా! ఇది మనకు బాగుగా తెల్సిన సంగతే. అయినా మనలో అనేకులు బిరుదులు, డిగ్రీల పిచ్చిలో కొట్టుమిట్టాడుతుంటారు. వీరిని చూచి అనేక విలువలే లేని బైబిలు కాలేజీలు వెలిసాయి. అందు అనేకం విదేశీయుల నుండి, స్వదేశీయుల నుండి డబ్బులు దండుకొనేందుకే ఏర్పడ్డాయన్నదీ మనలో అనేకులకు తెల్సిన సంగతే. అట్టి బైబిలు కాలేజీల అధిపతులే బిరుదులపిచ్చి ఉన్న వీరిని ఆశ్రయించి తెగపొగడుతూ తమ పబ్బం గడుపుకొంటుంటారు. ఎంతోకొంత వీలును బట్టి దండుకొంటూ వీరికి తమ కాలేజీల తరపున బిరుదులు డిగ్రీలు ఇచ్చేస్తుంటారు. అవెందుకూ పనికిరావు. బిరుదులు పొందినవారైనా కాలేజీ అధిపతికున్న అర్హతేంటి? వాని దగ్గర నా తలను వంచి ఆ బిరుదును నేనెందుకు తీసుకోవాలి? దాని వల్ల నాకు ఒరిగేదేంటి? అన్న ఆలోచన కనీసం చేయకుండుట కడుశోచనీయం. కొన్ని కాలేజీలైతే మూడొందలకు ఐదొందలకు కూడా రెవరెండ్లు, డాక్టరేట్లు ఇచ్చేస్తుంటారండి అని చెప్తుంటారు. ఇటువంటి చర్చలు ఆంధ్రా అంతటా వినగలం. సరే! మీరు చెప్పిందంతా నేడు జరుగుతున్నాదే... మేమూ అప్పుడప్పుడు వింటున్నాం, ఒక్కోసారి చూస్తుంటాం కూడా అయితే ఇంతకూ మీరేం చెప్పదలుచుకున్నారు? మనమెలా పిలుచుకోవాలి? అన్నదే అనేకుల్లా మీ ప్రశ్న అయితే ఇక చదవండి...

సహోదరుడు, సహోదరి అని మనం (క్రైస్తవులం) ఒకర్నొకరు పిలుచుకొనుటను బైబిలు సమర్థిస్తుంది. ఆ పిలుపు ఈ లోకానే కాదు గాని పరలోకంలో కూడా మనకు దేవుని పిల్లలంగా గుర్తింపునిస్తుంది. అందుకు కారణం... మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. మనం బ్రదర్, సిస్టర్ అనిపించు కొనుటకు నామోషి పడక్కర్లేదు. అది సర్వోన్నతమైన పిలుపు. మనం సర్వోన్నతుని పిల్లలం. సర్వోన్నతుడైన యేసుక్రీస్తుకు తమ్ముళ్లం, చెల్లెల్లం. యేసు ద్వారా దేవుని కుటుంబీకులమైనాము. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఇది కేవలం ఉచిత కృప. దేవుడు మనకిచ్చిన 'భాగ్యం'. అంతకు మించిన 'భాగ్యం' నాకైతే మరింకోటి లేదని తెల్సు. లోకంలో ఓ పెద్ద రాజకీయ నాయకుడో, అధికారో, డబ్బున్నవాడో తమకు దూరపు బంధువైతే వారిని బట్టి కొందరు వరుసలు కలుపుకొంటూ ఇతరులకు తెలియజేస్తూ అతిశయించుట చూస్తుంటాం. వారినిబట్టి అట్టి వారిని మిగిలిన వారెందరో ఘనపర్చుట కూడా చూడగలం.మనకైతే లోకస్థులకంటే సర్వోన్నతులైన తండ్రీ, కుమారులే ఉన్నారు. మనందరికి జ్యేష్టులే యేసని బైబిలు చెప్తున్న వచనం మనకెంతో ఆదరణ. తద్వారా ఆయనకు తమ్ముళ్లం, చెల్లెల్లమైనాము. ఇంతకు మించిన ఆధిక్యతే ముంటుందని మరోసారి మీకు గుర్తుచేస్తున్నా. 'మీరందరూ' సహోదరులని యేసు చెప్పారు. ఆయన మాటలు జీవం. ఆయనకు సహోదరులంగానే ఉందాం. లోకాన్ని ఆశ్రయించి రకరకాల బిరుదులతో 'మీరందరూ సహోదరులన్న' యేసు మాటను నిరర్థకం చేస్తూ సహోదరులనుండి మీరు వేరైపోకూడదనే నా కోరిక. మన్నిస్తారో లేదో మీకే విడిచిపెడుతున్నా. ఓ సహోదరునిగా చెప్పే బాధ్యతను నా కప్పగించి, నన్ను నమ్మకమైన వానిగా ఎంచిన దేవునికి, ఆయన వాక్యానికి నేనెప్పుడు విధేయుడనే. కాబట్టే ఇది వ్రాసాను. ఇందువల్లే పేరు వ్రాసినప్పుడు బిరుదులు, బైబిలు డిగ్రీలు వాడుట అవసరమా అంటుంటాను. అవి నన్నీ పరిచర్యకు నియమించలేదు. ఈ పరిచర్య దేవుని ఉచిత కృపమాత్రమేనన్నది నేను బాగుగా ఎరుగుదును. దేవుడు తన పరిచర్యలో 'ఘనంగా' 'బలంగా' 'తలగా' ఎట్టివారిని వాడుకుంటారోనన్నది లేఖనాల్లో చూడగలం. చదవండి... గ్రహించండి... ఆచరించండి. లోకంలో మనం క్రీస్తుకు ఘనసేవకులుగా కన్పిస్తూ పరలోక పౌరసత్వాన్ని స్థిరపరచుకుందాం.

★ **మీరు దయచేసి వినుడి నేను ఎవరియెడలను పక్షపాతినైయుండను. నేను ఎవరికిని ముఖస్తుతికై 'బిరుదులు' పెట్టను. ముఖస్తుతి చేయుట నా చేత కాదు. అట్లు చేసిన యెడల నన్ను సృజించిన వాడు నన్ను శీఘ్రముగా నిర్మూలము చేయును.**

పై దేవుని వాక్యము నన్నెల్లప్పుడు జాగ్రత్తపడేట్లు చేస్తుంది. బిరుదులిస్తూ పబ్బం గడుపుకొనే వాళ్లెందరో దిన దినం సేవలో దిగజార్తారనే భయం కలిగుండాలి. అట్టి వారిని దేవుడే నిర్మూలము చేస్తాడన్నదే పై వాక్యభావం. జాగ్రత్త పడండి! ఎవరిగురించైనా వ్రాసేటప్పుడు వారి పేర్ల ముందర, వెనుక గల బిరుదులు, డిగ్రీలను వారు లేక వారి అనుచరులు చెప్పుటను బట్టే నేను వ్రాస్తాను. పాఠకులిది గమనించగలరు.

**బ్రదరన్నా, సిస్టరన్నా దానర్థం మనం క్రీస్తుకు సహోదరులమని. అందును బట్టి దేవుని స్తుతించాలి.మనల్ని ఆయన సహోదర సహోదరులని పిలుచుటకు ఏమాత్రం సిగ్గుపడలేదని వ్రాయబడిందని గమనించండి!**

### బ్రదర్ సతీష్‌కుమార్ గారికి అభినందనలు!

**టి.విలో ప్రతీ ఎపిసోడ్‌లోను ఆయన ఫోటో క్రింద బ్రదర్ సతీష్ కుమార్ అని మాత్రమే ఇప్పుడు వీక్షకులు చూడగలుగుతున్నారు. రెవ.డా. పదాలను తొలగించారు. వాక్యాన్ని బట్టి దేవుని యెదుట తన్నుతాను తగ్గించుకొన్నవారందరూ హెచ్చించబడు దురన్నది బ్రదర్ సతీష్ కుమార్ గారి విషయంలో మరింత నెరవేరాలని ప్రార్థిస్తున్నాం.** -వైకెయార్

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS



ALL WALL & FLOOR TILES

SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు
వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 21 16-31 జూలై, 2010

★ ★ ★

# అసంతృప్తి

లోకంలో అనేకసార్లు అసంతృప్తికి లోనౌతుంటాం. అది మాటల్లోను చేతల్లోనూ ప్రస్ఫుటంగానే కన్పడుతుంది. చేసే ఉద్యోగంలో పైపైకి వెళ్లేందుకే ఏవరైనా ప్రయత్నిస్తుంటారు. వ్యాపారాల్లోనున్న వారి గురించైతే చెప్పక్కర్లేదు! రోజుకో కొత్త ఐడియాతో మిగతా వారి కంటే ముందుకు దూసుకెళ్లాలనే ధోరణి కన్పరుస్తుంటారు. ఇలా అనేక రకాలుగా ఆయా జీవితాలు గడుపువారందరూ తమకున్నది చాలదన్నట్లు... మరింకేదో పొందాలన్నట్లు ప్రవర్తిస్తారు. తమకు తెలియకుండానే తమ జీవితంలో అసంతృప్తి ఓ భాగమైపోతుంది. అలా తమ బ్రతుకు కాలమంతా అసంతృప్తితోనే బ్రతికేస్తుంటారు. ఇప్పటికి తమకున్నది చాలు! ఉన్నదాంట్లోనే సంతోషంగా తృప్తిగా ఉండామనుకునే వారి శాతం బహు తక్కువగానే కన్పడుతుంది. ఉద్యోగ వ్యాపారాల్లో మున్ముందు కెళ్లుట తప్పా? అదెన్నటికీ తప్పుకాదు కానీ అందుకై ప్రయాసపడుట, తద్వారా కుటుంబ జీవితంలో గల బాంధవ్యాలను, మధురానుభూతులను కోల్పోవుట మాత్రం ముమ్మాటికీ తప్పేసుమా! లోకస్తులవలే క్రైస్తవుల్లో అనేకులుండుట కడుశోచనీయం. ఎందుకంటే... క్రైస్తవులందరి దగ్గర బైబిలుంటుంది. ప్రతిదినం చదువుతారు. అవకాశమున్న చోటల్లా బోధిస్తుంటారు. బోధించు అవకాశం లేని వారు సహితం తమ తమ సాక్ష్యాలను ఇతరులతో పంచుకుంటుంటారు. ప్రభువు తమ యెడల చేసిన కార్యాలను అవతలి వారు వింటున్నా... వినకున్నా... ఏకరవు పెడుతుంటారు. మంచిదే! బోధించొచ్చు, సాక్ష్యాలు కన్పరచొచ్చు. కానీ తమకున్నదాంట్లోనే 'తృప్తి' కలిగుంటున్నారా? అన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న! తాము కలిగున్న... ప్రతి దినం చదువుతున్న... ఇతరులకు క్రీస్తును బోధించే అవకాశమిచ్చిన బైబిలు వాక్యాలను ఎందరు క్రైస్తవులు తమ తమ జీవితాల్లో కన్పరుస్తున్నారు? ఆలోచించాలి! తెల్లవారి లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకొనే వరకు తమ జీవితాల్లో 'అసంతృప్తి'ని కన్పరచేవారు క్రైస్తవులే కారు! ఆశ కలిగుండుట మంచిదే గాని అత్యాశ కలిగుండుట మంచిదికాదు. అదే 'అసంతృప్తి'కి మూల కారణం. మనల్ని నిత్యం నడిపే దేవుని వాక్యం ఈ విషయమై ఏముంటుందో చూద్దాం...

**★ సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమైయున్నది. మనమీ లోకములోనికి ఏమియు తేలేదు. దీనిలోనుండి ఏమియు తీసికొనిపోలేము. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో 'తృప్తిపొంది' యుందము.**

దేవునిలో ఎదుగుతూ లోకంలో 'సంతృప్తి'గా ఉండేందుకు పై వాక్యం మనలో ఫలించాలి. ఆ ఫలాలను చూచిన వారందరూ...ఇంత సంతృప్తిని తమ తమ జీవితాల్లో ఎలా కన్పరుస్తున్నారని మన గురించి మాట్లాడాలి. తద్వారా అందరి ప్రభువైన యేసుక్రీస్తుకు మహిమ కలగాలి. -ఆమెన్

**★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"**

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 71

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

(గత సంచిక తరువాయి.....)

మన కాలగతులు దేవుని చేతిలో ఉంటే మనం తప్పించుకొని ఎక్కడికెళ్లగలం? ఆలోచించండి! మనం తల్లి గర్భంలో పడినప్పటినుండి ప్రతి క్షణం దేవుని చిత్త ప్రకారమే ఉంటుందని ముందుగా ఎరగాలి. చిన్న ఉదాహరణ... దేవుడు మన తండ్రిద్వారా మనల్ని తల్లి గర్భంలోకి ప్రవేశింపజేసిన క్షణం మనం ఎరుగము. దీని విషయమై శాస్త్రవేత్తలందరూ అనేక పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. అలాగే ఏ క్షణాన మనం భూమ్మీదకు వస్తామో మనకే కాదుగాని తల్లికి చికిత్స చేస్తున్న డాక్టర్లకు సైతం తెలియదు. వారు ' ఫలాన ఇన్ని గంటల్లో ' అని చెప్తారే తప్ప క్షణాలను చెప్పలేరు. అలాగే మనం భూమ్మీదకు వచ్చినప్పటినుండి మనకు తెలియకుండానే ఏడ్చుట, నవ్వుట, తల్లిని తరువాత తండ్రిని గుర్తించుట, నడచుట , మాట్లాడుట ఇలా అనేక విధాలుగా మార్పులు చెందుతుంటాం. అంటే ఏ సమయంలో ఏది జరగాలో అది ఆ సమయానికి దేవుడే మన పట్ల నెరవేరుస్తున్నారని గ్రహించాలి. అలాగే మన జీవితంలో చివరి ఘట్టం మరణం. ఇది కూడా ఏ క్షణాన వస్తుందో మనకు తెలియదు. ఈ రోజు మనం చూసిన వారు రేపటివరకు ఉంటారన్న గ్యారెంటీ లేదు. అసలు మనమే మరో క్షణం వరకు జీవిస్తామో జీవించమో గ్యారెంటీ లేదు. అది కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుంది. దేవుడు మనలను భూమ్మీదకు పంపినప్పుడు 'నరులారా తిరిగి రండి' అని అన్నారు కాబట్టి తప్పనిసరిగా ఎక్కడినుండి వచ్చామో అక్కడకు వెళ్లిపోవాల్సిందే! ఇది ప్రతి మనిషి జీవితంలో జరిగేదే. వెళ్లే చోటు శాశ్వతమైన దేవుని దగ్గరకా లేక ఆరని అగ్ని దగ్గరకా అనేది మన చేతుల్లో ఉంది. దేవుడు రెండు దారులు మన యొద్దనే పెట్టారని పరిశుద్ధగ్రంథమైన బైబిల్లో చూడగలం. ఇంకో విషయం... మేము నడిచే దారి దేవుని చెంతకేనని అనుకొనే వారు ఉన్నారు. కాని అది నాశనానికి తీసుకెళ్తుందని వారికి తెలియదు. దేవుని మార్గం ఎప్పుడు నిమ్మళంగా ఉంటుంది. ఆ సంగతి వారికి తెలియదు. అట్టివారు వెళ్లే మార్గం ఎప్పుడు గజిబిజిగానే ఉంటుంది. ఎందుకంటే వారి సొంత ఆలోచనలతోనే జీవితాంతం నడుస్తారే గాని అసలు దేవుడు మన పట్ల ఆలోచించేది ఏంటి? ఆయన మనకు సిద్ధపరచిన త్రోవలోనే ప్రయాణిస్తున్నామా అనేది అనుక్షణం అందరూ సరిచూచుకోవాలి. మనం దేవునిలో నడవాలంటే ముందుగా దేవున్ని నమ్మాలి. ఆయన వాక్యాన్ని మన హృదయాల్లో ఉంచుకొని దానిని పాటించాలి. మరి ముఖ్యంగా ఎవరైనా తమ ప్రార్థనల్లో లోకానికి సంబంధించిన డబ్బు, పరపతి, హెూదాలు అడిగేకన్నా నన్ను నీ మార్గంలో నడుపు తండ్రి అని వేడుకొంటే దేవుడు తప్పక ఆయన మార్గంలో నడిపిస్తారు. ఆయన నడిపించే మార్గం తన రాజ్యానికి కాబట్టి దానికి మార్గం ఆయనకు మాత్రమే తెలుసు. మనకు అండగా యేసుక్రీస్తువారు కూడా మన చెంతనే ఉన్నారు. ఈ లోకంలో అంతకన్నా ఇంకేం కావాలి. మన పుట్టుక దేవుని చిత్త ప్రకారం జరిగినప్పుడు మన నడవడిక కూడా దేవుని చిత్త ప్రకారం జరిగితే దేవుని ఆశీర్వాదం మనకే కదా. దేవుని ఆశీర్వాదం మనకు తోడైయుంటే ఈలోకంలో మన కన్నా గొప్పవారు ఉంటారా? ఉండరు. ఇది సత్యం. మన ప్రభువైన యేసుక్రీస్తు వారే దేవుడు వ్రాసుకున్న విధంగా నడిచారన్న లేఖనం బైబిల్లో చూడగలం. మీరలా నడకుంటే ఆ లేఖనాన్ని బట్టే తీర్పులోకి వెళ్లగలరు. జాగ్రత్తసుమా!

<u>గమనిక:</u> మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... మన క్రైస్తవనాడు www.christavanaadu.com

<u>గమనిక :</u> మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.


సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

యేసుక్రీస్తు అందరికి ప్రభువు

ఆకాశమే హద్దుగా... ఎల్లలే లేని విధంగా లక్షలాది మందికి చిరపరచితమైన పేపరు ! 5వ సం॥లో...

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్ష పత్రిక
CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in
Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040, A.P. INDIA
Call : 9490266640, 9346960601, 9292006116
RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com


• ఆర్టికల్స్
• శుభాకాంక్షలు
• కవితలు
• సేవా పరిచర్యలు
ప్రచురించుకొనే సదవకాశం...
ఇదే మా ఆహ్వానం




మా కొరకు ప్రార్థించుడి

నన్ను బలపరచువానిబట్టియే నేను సమస్తమును చేయగలను - బైబిల్

ప్రత్యేక సంచిక ఆగస్టులో...




పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము - బైబిల్

# ఏది మన దేశానికిప్పుడు అవసరం?
# నాగరికతా? సౌవార్తీకరణా?

(గత సంచిక తరువాయి.....)

'ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు' (మత్తయి 15:9)

నిష్ణాతులు, గొప్ప తలాంతులు గలవారు, విద్యావంతులు ఉన్నారు గాని, అందరూ దేవుని చేత అభిషేకించిన వారు కారు.

ఇటువంటి సంకట స్థితిలో నున్న దేశాన్ని దృష్టిలో నుంచుకొని నానాటికీ పెరిగిపోతున్న జనాభా యొక్క అవసరతలను తీర్చవలసిన బాధ్యత సంఘము మీదనే ఉన్నదను విషయాన్ని గుర్తించాలి. విసిగి వేసారి, అలసి సొలసి యున్న మనుష్యుడు తిరిగి ప్రశాంత జీవన విధానంలోనికి నడిపించబడుట అనే గొప్ప ఉజ్జీవం సంఘములో రావాలి. క్రైస్తవులు ఇటువంటి అనుభం లోనికి రావడం ఒక నూతన జీవిత విధానాన్ని సంతరించుకోవడం. ఈ సమృద్ధి యేసుక్రీస్తు నందు వాగ్దానము చేయబడినది. ఇలాంటి ఉజ్జీవము ఒక్క నూతన పరచబడటమేకాదు గాని పెరిగిపోతున్న భయంకరమైన పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. పాప ప్రక్షాళన చేసి నూతన జీవితాన్ని యిస్తుంది. అంతేకాక ఆరోపించుటకు అవకాశములేని మరియు అత్యంత అవశక్యమైన దేవుని వాక్యమునకు స్పందించేలా చేస్తుంది.

'ప్రత్యక్షత' అనేది దేవునితో గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగియుండుట ద్వారా కలుగుతుంది. మానవ పద్ధతులకు, మానవ సలహాలకు అతీతమైనది దేవుని సంఘమునకిచ్చిన ప్రత్యక్షత. ఆ దర్శనమును సంఘము కోల్పోయినదనునది మనందరికీ తెలిసినదే. ప్రత్యక్షత లేనిచో ప్రజలు నశిస్తారు. కాబట్టి 'నశించిపోవుచున్న కోట్లాదిమంది ప్రజలను రక్షణలోనికి నడిపంచాలి' అనేటటువంటి ఆది సంఘపు దర్శనమును ఈనాటి సంఘము తిరిగి పొందాలి. కనుక మన దేశము యొక్క తప్పనిసరి అవసరత **నాగరికత కాదు, సౌవార్తీకరణ.** సౌవార్తీకరణ సంఘము యొక్క ఊపిరి. ఇది యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానముల వలన సంఘమునకు ఇవ్వబడింది. ప్రపంచ శాంతి, సంతోష, సమాధానాలు యేసుక్రీస్తు ద్వారానే తప్ప మరెవరి ద్వారా రానేరావు. ఈ శుభవార్త వలననే మానవులు పాపము, రోగము, దుష్టశక్తుల ప్రభావం నుండి విముక్తులవుతారు. కులము, జాతి, తెగ, మతము మరియు సంస్కృతి అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయగలిగే శక్తి ఈ శుభవార్తకు ఉన్నది. సంఘములో ఉన్న జనులను దూసుకొని పోయే అనుభవములోనికి ఉజ్జీవమే తీసుకెళుతుంది.

సౌవార్తీకరణ ద్వారా మన తరములోనే ఒక గొప్ప మార్పును చూడగలం. 'సౌవార్తీకరణ' అనేది ఒక కార్యక్రమం కాదు. ఇది పరిశుద్ధాత్ముని కార్యము. ఇది మహిమా యుక్తమైన అద్భుతమైనటువంటి పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య.

నశించిపోవుచున్న ఈ కోట్లాది మంది ప్రజలను సువార్త ద్వారా స్పందింపచేయుటకు ఇప్పుడున్నటువంటి ఏ మానవ పద్ధతిని గాని, నీవు కాక వేరొక మంచి పురుషుని కొరకు గాని లేక స్త్రీ కొరకు గాని ఎదురు చూచుటలేదెందుకనగా ఆ దేవుడు మానవ



బ్రదర్ ఎం. ఎ. పాల్ పాస్టర్

పద్ధతులను, మంచి వారని పిలువబడే వ్యక్తులను కాదు అభిషేకించేది. అసంపూర్తిగా ఉండిపోయిన ఈ పనని దేవుని కొరకు సమర్పించుకొని, దేవునికి లోబడి, ఆయన పై ఆధారపడి, నమ్మకంగా పనిచేసే వారి కొరకు ఎదురు చూస్తున్నాడు.

మహిమాయుక్తమైన ఈ పరిచర్యలో నీవెంతవరకూ పాలుపంపులు పొందుతున్నావు? ఈ సత్యవాక్యము నందు వేరుపారి స్థిరపరచబడవలెనని నా ఆశ మరియు ప్రార్థనయైయున్నది.

*దేవుడు నిను దీవించును గాక!*

## బయ్యారం యవ్వారంలో బ్రదర్ అనిల్ కుమార్?

( మొదటిపేజీ తరువాయి....)

ఆ గనులు ద్వారా లబ్ధిపొందే రక్షణ స్టీల్స్‌కు బ్రదర్ అనిల్‌కుమార్‌కు అవినాభావ సంబంధాలున్నాయనీ అంటున్నారు. వేల కోట్ల రూపాయలు దోచేస్తూ వాటితో క్రైస్తవసంబంధ కార్యక్రమాలు కూడా జరుపుతున్నారన్నదీ ప్రతిపక్షాలవాదనే. దీనిపై రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందించి ఓ రకంగా మేలే చేసింది. లేకుంటే ఇంకెన్ని విషయాలు బయటకొచ్చేవో అని అనేక మంది క్రైస్తవులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. బ్రదర్ అనిల్ కుమార్ బోధకునిగా జరిపే సభల నిర్వహణా బాధ్యతలు రక్షణ స్టీల్స్ అధినేతల్లో ఒకరైన కొండలరావు చూస్తుంటారు. ఈ సభలు బ్రదర్ కొండలరావే ఏర్పాటు చేశారని బ్రదర్ అనిల్ కుమారే స్వయంగా విశాఖలో ప్రకటించారు. విశాఖ సభల్లో వక్తలకు కొండలరావును పరిచేస్తూ బ్రదర్ అనిల్‌కుమార్ ఆ సంగతిని చెప్పారని విశాఖ క్రైస్తవులు ఎందరో సాక్ష్యమిస్తున్నారు. అప్పట్లో సభల నిర్వాహణకై తాత్కాలికంగా ఆర్.కె.బీచ్ దగ్గర ఓ ఆపార్ట్‌మెంట్‌ను నిర్వాహకులు వాడుకున్నారు. బ్రదర్ అనిల్‌కుమార్‌కు రక్షణస్టీల్ కొండలరావుకు సంబంధం లేదంటూ వచ్చిన వివరణలపై విశాఖ క్రైస్తవుల్లో ఇటువంటి చర్చలనేకం జరుగుతున్నాయి. చూడాలి మరి, రాబోవు రోజుల్లో ప్రభువు తన పరిచర్యలను ఎంత మహిమకరంగా జరుపుకుంటారో? అందుకెట్టి తీర్పులు తీరుస్తారో? క్రైస్తవుల సంఘీభావానికై మేం మాత్రం ప్రార్థిస్తామంటున్నారు విశాఖక్రైస్తవులు.

## అవునా? కాదా?



డి. సోలోమోన్ రాజు
విశాఖ

కొంతమంది తమకు సహాయము చేసే స్తోమతవున్నా తమతో అనుబంధం ఉన్నవారికేతప్ప మరొకరికి సహాయము చేయరు తమతోనే కాదు యేసుతో అనుబంధము ఉన్నవారందరికీ చేతనైన సహాయము చేయాలని అనుకోరు. కొంతమంది సహాయము చేయకపోగా చేసేవారికి అడ్డుతగులుతున్నారు. క్రైస్తవ్యం అంటే ఇదేనా? నిజక్రైస్తవులకు తెలిసేది 'హెల్ప్' కాని 'సెల్ఫ్' కాదు . లేకపోతే ఆ క్రైస్తవ్యం నామకార్థం తప్ప యదార్థము కాదు. యదార్థము ఉన్న వారికే తినడానికి పదార్థం చివరకు పరమార్థం లభిస్తుంది.

ఇప్పుడు వెబ్‌సైట్‌లో...
మన క్రైస్తవనాడు
www.christavanaadu.com

## SALVATION THROUGH FAITH/Colossians 2:16-23

Salvation through faith in Christ sounds too easy for many people. They would rather think that they have done something save themselves. Their religion becomes one of self-effort that leads either to disappointment or pride, but finally to eternal death. Christ's simple way is the only way, and it alone leads to eternal life.

| | Religion by Self-effort | Salvation through Faith |
|---|---|---|
| Goal | Please God our own good deeds | Trust in Christ and then live to please God |
| Means | Practice, diligent service, discipline, and obedience in hope of reward | Confess, submit, and commit yourself to Christ's control |
| Power | Good, honest effort through self-determination | The Holy Spirit in us helps us do good work for Christ's kingdom |
| Control | Self-motivation, self-control | Christ in me; I in Christ |
| Results | Chronic guilt, apathy, depression failure, constant desire for approval | Joy, thankfulness, live, guidance, service, forgiveness |

జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) సౌజన్యంతో....






# జీవితాంతం లేనోళ్ళేనా?!

ప్రార్థనలో దేవున్ని ఎల్లప్పుడు అది ఇది కావాలంటూనే మీ జీవితం గడిచిపోతుందా? అయితే మీరు 'అడుక్కుంటున్న' వారే అంటున్న పెద్దల మాటను గురించి ఆలోచించండి. ఒక వ్యక్తి ఇంకోవ్యక్తిని ఏదైనా అడిగాడంటే అది ఆ వ్యక్తి దగ్గర లేనట్లే కదా! ఉండి అడుక్కున్న వారు దౌర్భాగ్యులే. వీరిని గురించి మాట్లాడుటే అనవసరం. దేవునిని అడిగే వారందరికి వారేమి అడుగుతున్నారో అది వారి దగ్గర లేనట్లేకదా. జీవితాంతం వరకు దేవునిని అడుగుతూ 'పోతే' ఎవరికైనా ఏం ప్రయోజనం. అందుకేనా దేవుడు ఈ జీవితాన్ని మీకిచ్చింది? ఆలోచించాలి. 'అడుక్కుంటున్న వారు' అన్న పదం వినుటకే మనకు మనసొప్పదు. అవునా? కదా? మీరూ ఆలోచించండి. 'మనమేమి అడిగినా' దేవుడు మనకిస్తారని మరకు తెలిపింది యేసుక్రీస్తు ప్రభువు. ఆయన మాటలు జీవముగలవి. వాటికి మరణం లేదు. అంటే అవి జరిగేవే గాని జరక్కుండా పోయేవి కావని మన మెరుగుదుము. అయితే వాక్యాలను చదువునపుడు అక్షర దోషం లేకుండా జాగ్రత్తగా చదవాలి. చదివిన దాన్ని గ్రహించేందుకు ధ్యానించాలి. యేసు చెప్పిన మాటలను పరిశీలిద్దాం....

★ **మీరు నా నామమునుబట్టి దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దాని చేతును.**

పై వాక్యంలో యేసుక్రీస్తు నామములో మనమేమి అడిగినను పొందుతామన్నదే అత్యధికులకు తెలిసిన సంగతి. కొందరి బోధలు అలాంటివి. మరి! కానీ యేసు అక్కడలాంటి వాగ్దానం మనకివ్వలేదు. ఆయన నామమున మనమేది అడిగినా మన తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తునందు మహిమ పరచబడాలనే ఇస్తున్నారు. పై వాక్య భావము అదే. ఇప్పుడాలోచించండి... ప్రతి దినం మీరెన్నో లోక సంబంధ విషయాలలో అవసరమైనవెన్నో అడుగుతుంటారు. అడుగుట తప్పని నా అభిప్రాయం కాదు. అడిగిపొందిన వాటివల్ల యేసుక్రీస్తు ద్వారా దేవునిని మీరెంతవరకు మహిమ పరచగలుగుతున్నారు. అలా మహిమ పర్చబడేందుకు మీరడిగినవి ఉపయోగించనప్పుడు దేవుడు వాటిని మీకెందుకివ్వాలి? మనింటికొచ్చి అడుక్కొంటున్న ముష్టివాడు సహితం ఏదో ఓ మాటతో మనకు కృతజ్ఞత చెప్తాడు. కొందరైతే దీవించేస్తుంటారు. మనమిచ్చిన సామాన్యమైన 'దానం' అది. దానికే అంత ప్రతిస్పందన ముష్టివాడు కన్పరిస్తే అనుదినం దేవున్ని అడుగుతూ సొంతావసరాలు తీర్చుకొంటూ దేవునికృప, దీవెన, ఆశీర్వాదం అంటూ బ్రతికేస్తూ దేవునిని యేసు ద్వారా మహిమపర్చాలన్న సంగతిని మరచుట కడుశోచనీయం.

ప్రియులారా! ఇది చదివిన తరువాతైనా దేవుడు మీకేమి ఇస్తున్నా అవి కేవలం మీ ఒక్కరివే అనుకొనుట అవివేకమని తెలుసుకోండి. ఒకప్పుడు మీరున్నట్లు అనేకులు ఈ లోకంలో ఇప్పుడు కష్టాల్లో ఉండొచ్చు. వారికి సహకరించేందుకే దేవుడు మీకిచ్చారని గ్రమించుట దేవుని ప్రేమించువారి లక్షణం. మీకిచ్చిన దాంతో ఒకప్పుడు మీరెట్టి శ్రమలు దాటొచ్చారో అట్టి శ్రమలందున్న వారిని ఆదుకొంటారన్నదే దేవుని చిత్తమని ఎరగండి. ఇక్కడ మీకో సందేహం రావొచ్చు! మాకిచ్చినట్లే దేవుడు వారికీ ఇస్తాడేమోనని. అందరిలోను నాయకత్వ లక్షణాలుండవు. అందరూ 'ఇచ్చే' గుణం కలిగుండరు. మీరు శ్రమల్లో ఉన్నప్పుడు కూడా మీకున్న దాంట్లోనే దేవుని మహిమ పర్చారేమో ఓ సారి గుర్తుచేసుకోండి. కాబట్టే దేవుడు మిమ్మల్ని ఎంచుకొని మీ అక్కరకు మించినంత మీకిచ్చాడని గుర్తుంచుకోండి. మీ అక్కర తీరిన తర్వాతైనా అక్కరగలవారి అక్కరలు తీరుస్తారని నమ్మిన దేవుని మోసగించక ఆయన కోరికను తీర్చాలి. అందుకు విరుద్ధంగా ప్రవర్తించి కోట్లకు పడగలెత్తిన మినిస్ట్రీల వారెందరో తమ ధర్మాన్ని, ఆధిక్యతలను లోకంలో పోగొట్టుకొంటున్నారు. ఎందరో తమ వారిని తమ తదనంతరం మినిస్ట్రీలను నడిపేవారిగా తయారు చేసుకోలేక పోయారు. తమ కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకొంటున్నారు. అందుక్కారణం దైవోగ్రతయే అంటున్న లేఖన ప్రేమికుల, విజ్ఞుల మాటలను ఇప్పటికైనా చెవిన పెట్టండి.

**(వచ్చే సంచికలో...)**




Rokkam Raju

SHARON SERVICES

(REPUTED CHRISTIAN)

DESIGNERS & PRINTERS

HYDERABAD

CALL : 9247859435, 9705211609

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు ❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది. ❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ.

మొదదలగు అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! (రాష్ట్రమంతా ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. రాజధానిలో అధికంగా ఉన్నారని తెలుస్తోంది. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే క్రైస్తవనాడు కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆయా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! క్రైస్తవనాడు సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం.

-ఎడిటర్

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

_ప్రభువునందు ప్రియులకు!_

చాన్నాళ్ల నుండే పై విషయంలో అనేక తర్జన భర్జనలు జరుగుతున్నాయి. అది మనలో అత్యధిలకు తెలిసిన సంగతే.అయితే కొన్ని సార్లు ఆయా ప్రశ్నలవల్ల విశ్వాసుల్లో అనేకులకు దేవుని యెడల అనుమానం వస్తుండుట సహజం. కొందరిలోనైతే విశ్వాసమే సడలిపోవుటకు ఆస్కారమేర్పడుతుందని వింటుంటాం. కొందరు క్రైస్తవులు కూడా ఇట్టి వాటివల్ల ముస్లింలుగా మారిన వైనం అక్కడక్కడ చూడగలం.అందుకనేక కారణాలుండొచ్చు గాని ప్రథమ కారణంగా వారు ఆయా ప్రశ్నల్నే చూపెడుతుంటారు.వాటికి జవాబులు దొరక్క సత్యం కోసం ఆలోచించే మేము బైబిలును విడిచామంటూ చెప్పుకొస్తుంటారు. ఇటువంటి వెన్నో మా దృష్టికొచ్చాయి, వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయానికి క్రైస్తవనాడు వచ్చింది.ఇదే ఆలోచన కలిగిన వారిలో క్రైస్తవనాడు ఓ భాగమైంది. ప్రతి ప్రశ్నకు లేఖనాను కూలంగా జవాబులిస్తూ అందర్నీ ఆయత్తపర్చడమే క్రైస్తవనాడు ముఖ్యోద్దేశం. ఈ జవాబులు క్రైస్తవులందరికి చేరాలంటే ఒక్క క్రైస్తవనాడుకే సాధ్యం కాకపోవచ్చు, కాబట్టి చదివిన వారందరూ ఆయా జవాబులను ఇతర క్రైస్తవులతోను, ప్రశ్నించే క్రైస్తవేతరులతోను పంచుకోండి. తద్వారా అట్టి ప్రశ్నలు మరెవ్వరూ వేయకుండునట్లు చేయగలం. రండి! మరెందుకాలశ్యం? మనం కూడి బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మన తండ్రియైన దేవునిని, మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారిని అందరిలో మహిమ పరుద్దాం. తద్వారా మనం మహిమపరచబడదాం.

-వైకెయార్

**_ప్రశ్న :_ యోహాను పాపక్షమాపణ నిమిత్తము, మారుమనస్సు విషయమై బాప్తిస్మమిస్తే యేసు ఆయనదగ్గర బాప్తిస్మం తీసుకున్నారు. అంటే యేసు పాపక్షమాపణపొందేందుకు, మారుమనస్సు కోసం తీసుకున్నారా?**

_జవాబు :_ యేసు బాప్తిస్మం తీసుకొనుటకు కారణం... నీతియావత్తు ఈలాగు నెరవేరాలన్నది మనకు తెలిపేందుకే. యేసుకు బాప్తిస్మం ఇచ్చుట యోహానుకు తగును. యోహాను పుట్టుకనుంచీ పరిశుద్ధాత్మ పూర్ణుడని వ్రాయబడింది. స్త్రీలు కనినవారిలో యోహాను కంటే గొప్పవాడు లేడని ప్రభువే చెప్పారు. అందుక్కారణం... అనేకుల విమోచన క్రయధనంగా తన ప్రాణాన్ని ఇచ్చేందుకు వచ్చిన యేసుకే బాప్తిస్మం ఇచ్చాడు. అట్టి అవకాశం యోహానుకు మాత్రమే దక్కింది. అందుకే ఆయన స్త్రీలు కనినివారిలో గొప్పవాడయ్యాడు. ఇశ్రాయేలీయులను గద్దించాడు. ప్రభువుకోసం మార్గమును సిద్ధపరచుటకు, ఆయన త్రోవలు సరాళము చేయుటకు ఏర్పాటు చేయబడిన దేవుని ప్రవక్త యోహానే! ఇట్టి ఎన్నో ఆధిక్యతలుండబట్టే యోహాను స్త్రీలు కనిని వారిలో గొప్పవాడయ్యాడు. అందుకే తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుకు బాప్తిస్మం ఇచ్చేందుకు యోహానును నియమించారు. ఇన్ని ఆధిక్యతలున్న యోహానే యేసుని గూర్చి చెబుతూ నీ దగ్గర నేను బాప్తిస్మం పొందాలి అన్నాడు. నా కంటే గొప్పవాడు యేసు అని యోహాను ప్రకటించాడు. యేసు చెప్పులవారును కూడా ఇప్పేందుకు కూడా తనకు అర్హతలేదని ప్రకటించుకున్నాడు. దేవుని యెదుట తన్నుతాను తగ్గించుకుని మాట్లాడాడు. తాను తగ్గవలసిఉంది, యేసు హెచ్చవలసి ఉందని వినమ్రంగా ప్రకటించాడు యోహాను. కాబట్టి యేసు యోహానును 'కలుపుకొంటూ' మాట్లాడారు. నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట 'మనకు' తగియున్నదని యేసు యోహానుతో చెప్పారు. 'మనకు' అని యేసుతో సాటి జతపనివానిగా అన్పించుకోగలిగిన యోహాను ఎంత ధన్యుడో కదా! నాలో పాపంలేదని చెప్పగలిగిన ఒకే ఒక వ్యక్తి... దేవుని శక్తి యేసు మాత్రమేనన్నది గమనార్హం. యోహాను పరిశుద్ధాత్మను కలిగున్నవాడు. యేసే పరిశుద్ధుడు.. పరిశుద్ధాత్ముడు! కాబట్టే యోహానుకంటే గొప్పవాడినని యేసు చెప్పగలిగారు. లేఖనాల్లో ఏదో ఒక వచనం పట్టుకొని తప్పులు ఎంచజూచువారు గమనించాల్సిందొకటుంది. బైబిల్లో ప్రతి అంశానికి లేక ప్రతి విషయానికి సంబంధించిన వివరణా వాక్యాలు అనేక చోట్ల ఉంటాయి. అవి సమకూర్చి ఓ క్రమంలో చదివి గ్రహించాలి.అప్పుడే దైవోద్దేశాలు అవగతమౌతాయి. బైబిలు ఓ నవల్లా ఉండదు.. అర్థమవదు. అలా వుంటే ఎందరో కంఠోపాఠంగా మొదట్నుంచి చివరివరకూ అప్పగించే వారే సుమా! కొంత ఒకచోట మరికొంత మరో చోట వ్రాయించిన దేవుని ఉద్దేశ్యాలను మనమెరిగితేనే సంపూర్ణులమయేందు ముందుకు సాగగలం.

ఇదిగో ఆయన మేఘారూరుడై వచ్చుచున్నాడు. ప్రకటన 1:7

## రక్షణ సువార్త స్వస్థత మహాసభలు



**2010 సెప్టెంబర్ 7,8,9**
**(మంగళ, బుధ, గురువారములు)**

ప్రతిరోజు
సా॥ 6 గం॥లకు

**స్థలం : సి.డబ్ల్యూ.సి-1 గ్రౌండ్స్,**
**సెక్టర్ -5, ఉక్కునగరం**

_ప్రసంగీకులు_

**రెవ.డా॥ వి.రంగరాజు**

సజీవ స్వరం టి.వి. ప్రసంగీకులు, హిందూపురం

అందరూ ఆహ్వానితులే

_ప్రేమతో ఆహ్వానించువారు:_ బ్రదర్ ఇ. ఆనంద్‌బాబు (వి.యస్.పి.కోపరేటివ్ స్టోర్స్)

## వీరముష్టోళ్లు?!

_ఆనాథపిల్లల పెంపకంపేరున విదేశీ స్వదేశీయుల ధనం దండుకుంటూ అందుకు తగిన విధంగా వారి ఆలనా పాలనా చూడక విలాసాలు వెలగబెడుతున్న ప్రతి వారూ దౌర్భాగ్యులే. ఏ దిక్కూలేని పిల్లలకు పట్టెడన్నం పెట్టి చదివించండర్రా అని దాతలు ఉదారంగా డబ్బులిస్తే... పిల్లల అన్నవస్త్ర చదువులకు ఉపయోగించక దోచుకుంటున్నవారు దౌర్భాగ్యులు కారా? అసలే ముష్టి (దానం) అందులో వీర ముష్టి వీళ్లది కాదా అంటున్న అనేక మందికి అట్టి శరణాలయాల నిర్వాహకులు ఏం చెబుతారు? నిర్భయంగా జవాబివ్వగలరా? ఇస్తేనే దేవునివారు. ఇవ్వని వారందరూ సాతాను పిల్లలే! ఇది క్రైస్తవనాయకుల, కాపర్ల ఆధ్వర్యంలో నడిపింప బడుతున్న శరణాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా విశ్వాసుల్లో జరుగుతున్న చర్చల సారాంశం._

_లోకోక్తి:_

_❊ పరమాత్మ గాలి పటంలా దూరంగా ఉన్నా, భక్తి అనే దారం మన చేతిలో ఉంటే గాలి పటంలా ఆయన మన స్వాధీనంలో ఉన్నట్లే._

_❊ అనుభవాన్ని కూడబెట్టుకునేటప్పటికి యవ్వనం తరిగి పోతుంది -విన్సెంట్ వాన్‌గో_

## సత్యసువార్త చాటుదాం....

అల కాకోలం విన్నది - ఏలియాకు - ఆహారం -
అందించమన్న
మన అత్యున్నత దేవుని - ఆదేశమును.

అడవిలోన మృగరాజు - విన్నది - సింహపుబోనులో -
సంరక్షించమన్న
మన సర్వేశ్వరుని ఆనను.

అలల హెూరెత్తించు - సముద్ర తుఫాను విన్నది - ఆగి
నిమ్మళించుమన్న
మన సర్వోన్నతుని - సత్యవాక్కులను.

అలనాడు సముద్రమత్స్యమం విన్నది - సముద్రాన
త్రోయబడిన
యోనాను - మ్రింగి వేయమన్న - మహిమాన్వితుని
ఆదేశమును.

అపర సృష్టకర్తయైన - ఆది దేవుని - ఆనను -
మనుజులెందుకు -
వినకున్నారు? సత్య సువార్త చాలుమన్న - సత్యవాక్కులను?

అందుకే - పదండి ముందుకు - సకల లోకానికి -
సత్య సువార్త చాటుదాం.

- శ్రీమతి. వివేకవతి జో.

**❑ ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు! ❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు! ❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్ల అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు! ❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్తమంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని... ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు! ❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు! ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, స్వస్థత లేక బాగుపడిన వారి అడ్రసు మాత్రం చెప్పరు.**

_రాబోవు క్రైస్తవనాడుల్లో పై వాటికి సంబంధించిన వివరణలు వరుసగా వస్తాయి. చదవండి! అలాంటి వారిని నిలబెట్టి ప్రశ్నించి, సరిచేయండి!! మీ దృష్టిలోనూ ఇప్పటికే ఎవరైనా అలాంటివారు ఉంటే మాకు వెంటనే తెలియజేయండి._


_- ఎడిటర్_



శ్రీ వి. కృష్ణ ప్రసాద్ గారు
విశాఖపట్నం



శ్రీ ప్రీతం లూక్ గారు
విశాఖపట్నం



శ్రీ కె. సుబ్బారెడ్డి గారు
విశాఖపట్నం

విశాఖలో ప్రారంభించబడి రాష్ట్రాలు దాటి, లక్షలాది మందికి పరిచయమైన పేపరు క్రైస్తవనాడు! విశాఖలో ప్రముఖులైన వీరి సహకారాన్ని 5వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న శుభసందర్భాన మరోసారి గుర్తుచేసుకొంటూ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వీరు చేస్తున్న వ్యాపారాభివృద్ధి నిమిత్తం, వారి కుటుంబాల క్షేమం కొరకు క్రైస్తవనాడు ప్రతి దినం తన కుటుంబ ప్రార్థనలో గుర్తుచేసు కుంటుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం. ఇది దేవుని చిత్తమైయున్నది.


*- ఎడిటర్*

## రెవ.పిరిడిపాల్ ఆధ్వర్యంలో
# కాపర్ల సదస్సు

***విజయనగరం, జూలై 28 :*** రెవ. పిరిడిపాల్ ఆధ్వర్యంలో నేషనల్ ప్రేయర్ నెట్ వర్క్ మూవ్‌మెంట్‌ను బలపరిచేందుకు కాపర్ల సదస్సు స్థానిక సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగింది. నేషనల్ ప్రేయర్ నెట్‌వర్క్ మూవ్‌మెంట్ సంబంధించిన ప్రముఖులు చెన్నై నుండి హైద్రాబాద్ నుండి హాజరై కాపర్లను బలపరిచారు. విజయనగరంలో ది విజయనగరం నేషనల్ ప్రేయర్ నెట్‌వర్క్ మూవ్‌మెంట్ రెవ. పిరిడి పాల్ ఆధ్వర్యంలో దిన దినం బలపడుతుందని కాపర్లు భావించారు. అందుకు తమ వంతుగా ప్రార్థనాసహకారాలు అందిస్తామని చెప్పారు. ప్రసంగీకుల పేర్లను బయలుపరచవద్దు అన్న నిర్వాహకుల మాటలను బట్టి మేము ఆయా ప్రసంగీకుల పేర్లను ఇవ్వలేకపోయాము. రాబోవు రోజుల్లో రెవ. పిరిడిపాల్ సేవను అనేక విధాల బలపర్చాలన్న ఆసక్తి కలిగియున్నానని తెలిపారు.



ప్రసంగీకులతో
రెవ.పిరిడిపాల్



హాజరైన కాపర్లు

ఇప్పుడు వెబ్‌సైట్‌లో...
మన క్రైస్తవనాడు www.christavanaadu.com


# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



※ మామూలు వ్యక్తుల్లో కన్నా కవలల్లోనే ఎడమచేతి వాటంవారు ఎక్కువని ఒక సర్వేలో తేలింది.

**※ ఒలింపిక్స్ జెండాలో రింగుల రంగులు వరుసగా నీలం, పసుపు, నలుపు ఆకుపచ్చ, ఎరుపు.**




※ ఏనుగు, బాతు, గుర్రం... ఈ మూడు జీవుల అరుపులను రికార్డ్‌చేసిఆ మూడింటివి కలిపి మామూలుకన్నా బాగా నెమ్మదిగా ప్లే చేసి ఆ శబ్దాన్నే జురాసిక్‌పార్క్ చిత్రంలో డైనోసార్ల అరుపుగా వినిపించారు.




※ ఆహారం తినడానికి ఉపయోగించే ఫోర్కులను ఒకప్పుడు స్ప్లిట్ స్పూన్స్' అనేవారు.

※ చైనీస్ చెకర్ బోర్డుల్లో 121 గుంటలుంటాయి.

※ టైటానిక్ ఓడ నిర్మాణానికి అయిన ఖర్చు 32 కోట్ల రూపాయలు. టైటానిక్ సినిమా నిర్మించడానికి వెచ్చించిన సొమ్ము దాదాపు రూ. 324 కోట్లు

※ అమెరికా, నెదర్లాండ్స్ జాతీయగీతాల్లో ఆయా దేశాల పేర్లుండవు. ప్రపంచం మొత్తంమీద అలాంటి జాతీయగీతాలున్న దేశాలు ఆ రెండే.

※ ద్రాక్షపళ్లతో తయారైన పెర్‌ఫ్యూమ్ వాడే స్త్రీలు ఇతర మహిళలతో పోలిస్తే పురుషులకు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తారని ఒక పరిశీలనలో తేలింది.

పిల్లులు రోజులో దాదాపు 16 గంటలు నిద్రపోతూనే ఉంటాయి. అంటే వాటి జీవితకాలంలో మూడో వంతు మాత్రమే మేలుకుని ఉంటాయన్న మాట.



మనిషి నిద్రపోతున్నపుడు గంటకు 60 క్యాలరీలు శక్తి ఖర్చవుతుంది.

※ లాస్‌ఏంజెలస్ జనాభా కన్నా అక్కడి వాహనాల సంఖ్య ఎక్కువ.

※ దోమలు గాల్లోనే శృంగారం జరుపుతాయి. అదీ రెండు సెకన్లు మాత్రమే.

మనిషి పరిగెత్తే వేగం (గంటకు 25 మైళ్లు) చిరుతపులి (గంటకు 60 మైళ్ళు)తో పోలిస్తే సగంకన్నా తక్కువ.



చూయింగ్‌గమ్‌ను కనిపెట్టింది విలియమ్ సెంపుల్ అనే దంతవైద్యుడు.



10. ప్రపంచంలో కార్లు, మనుషులు నిష్పత్తి ప్రకారం ప్రతి పదకొండు మందికీ ఒక కారు చొప్పున ఉంది.



